క్లుప్తంగా

శుభకార్యం



వివాహ వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, పార్టీ నేతలు

కళ్యాణదుర్గం రూరల్/శెట్టూరు: కళ్యాణదుర్గం సమీపంలో శ్రీవెంకటేశ్వర కల్యాణ మంటపంలో గురువారం జరిగిన కుందుర్పి మండలం కదరంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత శివారెడ్డి కుమార్తె వివాహానికి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. అలాగే శెట్టూరు, బసంపల్లి గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు పార్టీ నేతలు హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్‌ఎం మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్లు ఎమ్మెస్ రాయుడు, గొల్ల హనుమంతరాయుడు, కురుబ హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీలు సోమనాథ రెడ్డి, బ్రహ్మసముద్రం చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, నాయకులు తలారి సత్తి, కృష్ణారెడ్డి, బిక్కి హరి, సోమశేఖర్‌రెడ్డి, అనిల్, బలిస్వామి, తిప్పేస్వామి, మిద్దె సుధాకర్, ఖాసీం, పోస్టు రామకృష్ణ, వీరాంజనేయులు, వీరభద్రప్ప, బిమ్మజ్జి రమేష, రాజశేఖర రెడ్డి, టైలర్ వన్నూరుస్వామి, శ్యామ్ సుందర్ చౌదరి, నాగేంద్ర, దురుగప్ప, ఆదిశేషు, తింజిల్ హాజరయ్యారు.

శుభకార్యం



వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: యర్రగుంటలోని యణ్ణేరంగస్వామి ఆలయంలో గురువారం జరిగిన బెణికల్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు చెన్నయ్య సోదరుడి కూతురి వివాహ వేడుకకు సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. వధూవరులు భారతి, వన్నూరుస్వామిని ఆశీర్వదించారు. వేడుకల్లో మెట్టుతోపాటు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, కార్యదర్శి పాటిల్ చెన్నకేశవరెడ్డి, కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులు వేమన, హళ్లి నాగరాజు, పంచాయితీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసద్దురు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కూలీలకు పనులు కల్పించకపోతే చర్యలు



కూడేరు:మాట్లాడుతున్న ఎంపీడీఓ కుళ్లాయి స్వామి

కూడేరు: ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు 2,288 మంది కూలీలకు పనులు కల్పించాలని, లేదంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ కుళ్లాయి హెచ్చరించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కూలీలకు ఉపాధి పనుల కల్పనపై ఎంపీడీఓ కుళ్లాయి స్వామి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. మండల టార్గెట్ మేరకు రోజుకు 2,288 మందికి పనులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, ఇంజినీర్ రాజేష్, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరం



తమ్మయ్యదొడ్డిలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కుందుర్పి: ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరమని ఏపీ సీఎన్‌ఎఫ్ జిల్లా డైరెక్టర్ లక్ష్మానాయక్, వ్యవసాయ అధికారి మహేష్, కోఆర్డినేటరు రమేష్ తదితరులు పేర్కొన్నారు. గురువారం తమ్మయ్యదొడ్డి, బొమ్మాజిపల్లి తదితర గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ సాగు, సేంద్రియ ఎరువుల తయారీ, పురుగు మందుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. తమ్మయ్యదొడ్డిలో కషాయాలు, సహజ సిద్ధంగా దొరికే ఆకులతో సేంద్రియ ఎరువులు తయారు చేసే పద్ధతిని చేసి చూపించారు. కదరంపల్లి, తమ్మయ్యదొడ్డి, మహంతపురం, మలయనూరు తదితర గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండ్లతోటలు, కూరగాయలు, వక్క, తమలపాకుల తోటలు సాగు చేసినట్లు తెలిపారు. ఏపీఎన్‌ఎఫ్ సిబ్బంది, ఎంపీఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఊరూరా హనుమ నామస్మరణ



నేమకల్లులో అలంకరణలో ఆంజనేయస్వామి



ప్రత్యేక పూజలందుకున్న ఉక్కడం ఆంజనేయస్వామి మూలవిరాట్



కొర్రకోడులో పూజలందుకున్న ఆంజనేయస్వామి



కూడేరు: పూజలందుకున్న బసాపురం ఆంజనేయస్వామి



కుందుర్పి: అలంకరణలో అంజన్న స్వామి



కళ్యాణదుర్గంలోని ప్రత్యేక అలంకారంలో ఆంజనేయస్వామి

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నా రు. ఉక్కడం వీరాంజనేయస్వామి ఆలయం, మొల కాల్మూరు రోడ్డు చెక్‌పోస్టు వద్ద, సిద్దేశ్వర కాలనీ బైలాంజనేయస్వామి, పాత బస్టాండ్‌లోని భజరంగీ హనుమాన్, కోటలోని నగరేశ్వర స్వామి,పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం చేశారు. బజరంగీ హను మాన్‌కు వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

మురడిలో హనుమాన్ జయంతి వేడుకలు

డి.హీరేహాళ్(బొమ్మనహాళ్): మురడి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. అభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, హోమం, మహామంగళహారతి తదితర పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. మురడిలో ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు.

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్వామి మూలవిరాట్‌కు పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఈఓ నరసింహారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని కొర్రకోడు, బసాపురం, కూడేరు, ముద్దలాపురం, అంతరగంగ, కడదరకుంట గ్రామాల్లో హనుమజ్జయంతి గురువారం జరిపారు.

కుందుర్పి: మండల కేంద్రంలోని కోట ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామికి అభిషేకాలు, పుష్పాలంకరణ, గంగపూజ చేశారు. బొబ్బరకుంట ఆంజనేయస్వామి, వడ్డేపాళ్యం గుడిబండ ఆంజనేయస్వామి ఆలయాల్లో వేడుకలు జరిగాయి. ఆలయాల్లో అన్నదానం చేశారు.

బెళుగుప్ప: మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో గురువారం హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. బెళుగుప్ప, బూదిగుమ్మ హనుమంతురాయస్వామి, రమణేపల్లి, ఎర్రగుడి, దుద్దేకుంట, కోనంపల్లి, శీర్పి, గుండ్లపల్లి, నక్కలపల్లి ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఎర్రగుడిలోని హనుమంతురాయస్వామి ఆలయంపై 14 అడుగుల స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం, పాపంపల్లి, బోరంపల్లి గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి.

కణేకల్లు: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. కణేకల్లు, నాగేపల్లి, కణేకల్లుక్రాస్‌లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆ తర్వాత ఆకుపూజ, మంగళహారతి, మహా మంగళారతులిచ్చారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని కోట చెన్నకేశవ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమద్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామికి బిందెసేవ, అభిషేకం, గణపతి పూజ, కలశస్థాపన, మన్యుసూక్తపూర్వక హోమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఉంచి గ్రామంలో ఊరేగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



ఎర్రగుడిలోని హనుమంతరాయస్వామి ఆలయం వద్ద భారీ విగ్రహం



కణేకల్లు క్రాస్‌లో ప్రత్యేక పూజలందుకున్న పంచముఖ ఆంజనేయస్వామి



ప్రత్యేక అలంకరణలో వజ్రకరూరు కోటచెన్నకేశవ ఆంజనేయస్వామి



నేమకల్లులో పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



నేమకల్లులో పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



రాయదుర్గం అభయాంజనేయస్వామి ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు

ఫారంపాండ్ల తవ్వకాలతో ప్రయోజనం

- డ్వామా పీడీ సలీం బాషా


కూడేరు: వ్యవసాయ పొలాల్లో ఫారంపాండ్లు తవ్వకుంటే అందులో వర్షపునీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెంపొందుతాయని డ్వామా పీడీ సలీం బాషా తెలిపారు. గురువారం మండలంలోని అరవకూరులో పీడీ సలీం బాషా పర్యటించారు. ఉపాధి ద్వారా చేస్తున్న ఫారంపాండ్ల తవ్వకాలను పరిశీలించారు. పనులను నాణ్యతగా చేయించాలని సిబ్బందికి సూచించారు. మండలానికి ఈ నెలకు 66 ఫారంపాండ్ల తవ్వకాలను తవ్వించాలని ఉన్న టార్గెట్‌ను ఇప్పటికి ఎంత పూర్తి చేశారని ఏపీఓ పోలేరయ్యతో ఆరా తీశారు. నాలుగు పూర్తి అయ్యాయని, మరో ఆరు తవ్వకాలు జరుగుతున్నట్లు వివరించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, ఇంజనీర్ రాజేష్, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



అరవకూరు వద్ద ఫారంపాండ్‌ను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సలీం బాషా

రెవెన్యూ అధికారులు లేక అవస్థలు

కూడేరు: కూడేరు మండలానికి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తహసీల్దార్, సీఎస్‌డీటీ లేరు. ఆర్‌ఐ నగేష్ బాబు విధుల్లోకి చేరిన పది రోజులకే మెడికల్ లీవ్‌పై వెళ్లారు. కొర్రకోడుకు వీఆర్వో లేడు. ఉరవకొండ తహసీల్దార్ మహబూబ్ బాషాకి ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా, ఆత్మకూరు సీఎస్‌డీటీ లక్ష్మీదేవికి ఇన్‌చార్జ్ సీఎస్‌డీటీగా, ఉదిరిపికొండ వీఆర్వో లక్ష్మన్నకు కొర్రకోడు వీఆర్వోగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. కార్యాలయానికి తహసీల్దార్ మహబూబ్ బాషా ఎప్పుడు వస్తారో..ఎప్పుడు వెళతారో తెలియక వివిధ పనులు, సంతకాలు, భూసమస్యలపై వినతులు ఇచ్చుకునేందుకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న మండలం, పైగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజక వర్గంలోని మండలం. అయినా ఉన్నతాధికారులు తహసీల్దార్‌ను నియమించకపోవడం చర్చనీంశంగా మారింది.



కూడేరు తహసీల్దార్ కార్యాలయం

బ్రాహ్మణపల్లి చెరువును స్వాధీనం చేసుకోండి



కూడేరు: తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న జిల్లా కోశాధికారి రాయుడు

కూడేరు: మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఆక్రమణకు గురైన చెరువును కాపాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కోశాధికారి రాయుడు మాట్లాడారు. బ్రాహ్మణపల్లిలో సర్వే నంబర్ 93లో 134 ఎకరాలను కొందరు కొనుగోలు చేసినట్లు రికార్డులు సృష్టించి, ఆక్రమించారన్నారు. ఆక్రమణకు గురైన చెరువు స్థలాన్ని స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ మహబూబ్ బాషాకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమాలతోనే నైపుణ్యం



విద్యార్థులకు షీల్డ్, సర్టిఫికెట్లు ప్రదానం చేసిన 'నిస్వార్థ' ప్రతినిధులు

ఉరవకొండ: శిక్షణ కార్యక్రమాలతో నైపుణ్యం పెంచుకోవచ్చని నిస్వార్థ ప్రతినిధులు వెంకట్ తాటికొండ, ఓబుళేసులు తెలిపారు. గురువారం స్థానిక షిర్డీ సాయి కళ్యాణ మంటపంలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా 15 అంశాలపై 21 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం వెంకట్, ఓబుళేసులు మాట్లాడుతూ చదరంగం, యోగ, భగవద్గీత, ఏరోబిక్ డాన్స్, బేసిక్ మ్యాథ్స్, గుడ్ హ్యాండ్ రైటింగ్, షటిల్, స్పోకెన్ ఇంగ్లిష్, ఫుట్‌బాల్, ఏ1 నృత్యం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డు అందించారు. నిస్వార్థ ప్రతినిధులు చంద్రశేఖర్, సునీత, మంజు, నిర్మల, లక్ష్మి, వన్నూరుస్వామి, శ్రీనివాస్‌రావు, రాజశేఖర్, మురళి పాల్గొన్నారు.

దిష్టిబొమ్మల్లా చేతిపంపులు

రాయదుర్గంటౌన్: పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ అధికారులు చేతి పంపుల నిర్వహణను గాలికొదిలేశారు. పట్టణంలో 32 వార్డులు ఉండగా దాదాపు 75 వేల జనాభా ఉంది. గతంలో 70 దాకా చేతిపంపులు ఉండేవి. ప్రస్తుతం ఐదు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెచ్చెల్సీ శాశ్వత మంచినీటి పథకం కింద పట్టణ ప్రజలకు తాగునీరు అందుతోంది. పైప్‌లైన్ లీకేజీలు, విద్యుత్ సరఫరాలో అంతరాయం, మోటార్ల మరమ్మతుకొచ్చినప్పుడు నీటి సమస్య ఉంటే చేతిపంపులు కొంత మేర ప్రజా అవసరాలు తీర్చేవి. ఈవిషయమై ఏఈ నరసింహులును అడగ్గా.. చేతిపంపులు ఎన్ని ఉన్నాయో గుర్తించి, ఉన్నతాధికారులకు నివేదించి నిధుల కేటాయింపునకు ప్రతిపాదనలు పంపుతామన్నారు.



ఊట్లకుంటలో పనిచేయని చేతిపంపు



తహసీల్దార్ కార్యాలయ రోడ్డులో ఇలా...

దరూరు పుల్లయ్య సేవలు ఎనలేనివి

- మాజీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: అనంతపురం మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య రాయలసీమకు సాగు, తాగునీటి కోసం చేసిన సేవలు ఎనలేనివని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం బళ్లాలోని దరూరు పుల్లయ్య స్వగృహంలో జరిగిన పెద్దఖర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విశ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు హాజరయ్యారు. పుల్లయ్య చిత్రపటం వద్ద మాజీ ఎమ్మెల్యే విశ్వ పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ అనంతపురం ఎంపీగా రెండు సార్లు పని చేసిన అనుభవం దరూరు పుల్లయ్యకు ఉందన్నారు. జిల్లాను ఎడారి బారిన పడకుండా ఎంతో కృషి చేసి, నీటి మళ్లింపుతోనే రాయలసీమ సస్యశామలం అవుతుందని కృషి చేశారన్నారు. ప్రజాతంత్ర శక్తులతో కలిసి సాగునీటి కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అనంతరం దరూరు పుల్లయ్య కుమారుడు దరూరు రమేష్‌బాబును ఓదార్చి ధైర్యం చెప్పారు. నాయకులు ఆమిద్యాల రాజేష్, మూలగిరిపల్లి ఓబన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ప్రజలకు అందుబాటులో ఉండాలి



సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ విజయభాస్కర్

సాక్షి ఎఫెక్ట్..

బొమ్మనహాళ్: పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటు ఉండి సేవలు అందించాలని ఎంపీడీఓ విజయభాస్కర్ ఆదేశించారు. ఈనెల 22న 'సాక్షి'లో 'ఇష్టారాజ్యంగా విధులు' శీర్షికన గురువారం ప్రచురితమైంది. స్పందించిన నేమకల్లు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమయవేళలు పాటించాలని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం పనులు పరిశీలించారు.

హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై వీధి నాటక ప్రదర్శన



వీధి నాటకం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక బాలాజీ థియేటర్ సమీపంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు కళా బృందం వీధినాటక ప్రదర్శన ఆకట్టుకుంది. ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది...అది రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నాటకం ద్వారా ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ వీనిత, ఐసీటీసీ కౌన్సిలర్ రవిప్రసాద్, రూరల్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మహేష్, ఏఎన్‌ఎం వరలక్ష్మి, షకీలా, నీలావతి, పద్మ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి

వజ్రకరూరు: వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచు మల్లెల జగదీష్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి తదితరులు తెలిపారు. గురువారం మండలంలోని చాబాలలో గడేహోతూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మారుతి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలేందుకు సిద్ధంగా ఉన్నా పట్టించుకోరా?

ఉరవకొండ రూరల్: మండల పరిధిలోని బూదగవి మారెమ్మ ఆలయం వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకర స్థాయిలో కూలడానికి సిద్ధంగా ఉంది. నిత్యం గ్రామస్తులు విద్యుత్ స్తంభం పక్కనే వెళ్తుంటారు. దీంతో ఎప్పు డు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.



బూదగవిలో ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం

నేడు రుక్మిణీ పాండురంగ స్వామి రథోత్సవం

బొమ్మనహాళ్: ఆంధ్ర పండరీపురంగా ప్రసిద్ధి చెందిన ఉంతకల్లు రుక్మిణీ పాండురంగస్వామి రథోత్సవం శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం మంగళవాయిద్యాల నడుమ 101 కలశాలతో ఊరేగింపుగా గంగను తీసుకొచ్చి రుక్మిణీ పాండురంగస్వామికి క్షీరాభిషేకం, మహాగణపతి పూజ తదితర పూజలు చేయనున్నారు. అనంతరం పల్లకీ ఉత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు స్వామి రథోవం జరగనుంది.

బాల్య వివాహాలతో అనర్థాలు



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కుందుర్పి: బాల వివాహాలు చేయడం, గర్భంలో శిశువు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల నియంత్రణ జిల్లా సమన్వయకర్త విజయ భారతి, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి ముంతాజ్ బేగం తదితరులు పేర్కొన్నారు. గురువారం కుందుర్పిలో బాల వివాహాలతో అనర్థాలు, లింగ నిర్ధారణ తదితర అంశాలపై మహిళలు, వివిధ ప్రైవేట్ సంస్థల సిబ్బందికి అవగాహన కల్పించారు. కర్ణాటక సరిహద్దున ఉన్న జంబుగుంపల, మలయనూరు, బసాపురం పంచాయతీల్లో బాల్య వివాహాలపై ఫిర్యాదులు అందాయని, బాల్య వివాహాలు చేస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు. వైద్యులు నారాయణస్వామి, చాంద్‌బేగం సిబ్బంది ఉన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

వజ్రకరూరు: ధర్మపురికి చెందిన భరత్‌రెడ్డి అనేవ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి, చెన్నారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగస్వామి గురువారం తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన భరత్‌రెడ్డి సోదరుడు ప్రవీణ్‌రెడ్డి, మరో వ్యక్తి బాలిరెడ్డి ఇద్దరూ కలిసి ధర్మపురిలో ఫెర్టిలైజర్‌షాపు నిర్వహిస్తున్నారు. ఇందులో భరత్‌రెడ్డి రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టాడు. పెట్టుబడి డబ్బులు అడిగినందుకు భాస్కర్‌రెడ్డి, చెన్నారెడ్డి దూషించడమే కాకుండా భరత్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధితుడు భరత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భాస్కర్‌రెడ్డి, చెన్నారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.